విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
సోమవారం 21 జూలై 2025

# హెూంమంత్రి అనిత పర్యటనను అడ్డుకుంటాం
# వైయస్సార్ పార్టీ నేతలు అల్టిమేటం

- కూటమి ప్రభుత్వంలో దళితులు, గిరిజనులకు రక్షణ కరువు
- సామూహిక లైంగిక దాడికి గురైన బాలికకు న్యాయం చేయాలి
- హత్యకు గురైన గిరిజన విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలి
- దళితులకు అన్యాయం, పట్టించుకోని ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, బండారు శ్రావణి
- బిడ్డకు జన్మనిచ్చిన బాలికను పరామర్శించడానికి వెళ్లిన
- అనంత కార్పొరేటర్ సాకే చంద్రను అరెస్ట్ చేసిన పోలీసులు



అనంతపురం, జూలై 20 (అనంత ప్రభ)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని ఏడుగుర్రాలపల్లిలో సామూహిక లైంగిక దాడికి గురైన దళిత బాలికను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సోమవారం శ్రీసత్యసాయి జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర హెూంమంత్రి అనితను అడ్డుకుంటామని హెచ్చరించారు. రామగిరి మండలంలోని ఏడుగుర్రాలపల్లిలో సామూహిక లైంగిక దాడికి గురైన దళిత బాలిక మూడు రోజుల క్రితం అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అధికార యంత్రాంగం గోప్యంగా ఉంచగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి, ఎస్సీ, ఎస్టీ, మహిళా విభాగం నేతలు అనంతపురం సర్వజనాస్పత్రిలో బాలికను పరామర్శించేందుకు వెళ్లారు. అయితే పోలీసులు అడ్డుకోవడంతో ఆస్పత్రి ఎదుటే వారు ఆందోళన చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రానికి హెూంమంత్రిగా ఉన్న అనిత దళితురాలై ఉన్నా తమ వర్గానికి న్యాయం జరగడం లేదని అన్నారు. ఇటీవల మహిళా కమిషన్ చైర్పర్సన్ జిల్లాకు వచ్చి వెళ్లినా దళిత బాలికకు న్యాయం జరగలేదన్నారు. ఇప్పుడు ఆ బాలిక మగబిడ్డకు జన్మనిచ్చిందని పేర్కొన్నారు. తల్లీబిడ్డ సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలన్నారు. బాధిత బాలికను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అడ్డుకోవడం దారుణమన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? ఆటవిక రాజ్యంలో ఉన్నామా? అంటూ ధ్వజమెత్తారు. అలాగే అనంతపురంలో ఇంటర్ చదువుతున్న గిరిజన విద్యార్థిని తన్మయిని హత్య చేసినా ఆ కుటుంబాన్ని ఆదుకున్న దాఖలా లేదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళిత సామాజిక వర్గానికి చెందిన ఎంఎస్ రాజు, బండారు శ్రావణి ఎమ్మెల్యేలుగా గెలిచినా దళితుల సంక్షేమం గురించి ఆలోచించడం లేదన్నారు. దళిత సంఘాల ద్వారా రాజకీయంగా ఎదిగిన ఎంఎస్ రాజు అదే దళితులకు అన్యాయం జరిగుతుంటే నోరుమెదపట్లేదని మండిపడ్డారు. ఏడుగుర్రాలపల్లిలో దారుణ ఘటన జరిగితే బాధిత బాలికను పరామర్శించే ఓపిక హెూం మంత్రి అనితకి లేదా? అని ప్రశ్నించారు. సోమవారం మడకశిర పర్యటనకు వస్తున్న హెూంమంత్రిని అడ్డుకుంటామని అల్టిమేటం జారీ చేశారు. బాధితుల తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కాగా ఆందోళన చేస్తున్న నాయకులను టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. ఆందోళనలో వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్బాబు నాయక్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పసులూరి ఓబుళేసు, మహిళా విభాగం అనంతపురం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ, యువజన విభాగం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాస దత్త, నగర ఉపాధ్యక్షుడు ఉదయ్, నగర కార్యదర్శి మైను, శింగనమల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు, నార్పల మండలం దుర్గం సర్పంచ్ సాకే రామాంజినేయులు, మాజీ పట్టణ అధ్యక్షుడు సాకే శివశంకర్, బుక్కరాయసముద్రం సర్పంచ్ పార్వతి, రాప్తాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆలమూరు ఓబుళేసు, రాంబాబు, మారుతి, జయరాం, నాగేంద్ర, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటమయ్య తదితరులు పాల్గొన్నారు

## మాజీ సైనికులసమస్య లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.తండా సాంబశివరావు




అనంతపురం, జూలై 20 (అనంత ప్రభ)

అనంతపురం ఉమ్మడి జిల్లా మరియు రాష్ట్ర మాజీ సైనికులు వీరనారీమణులకు అనంతపురం జిల్లా ప్రెసిడెంట్, మరియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పి విశ్వేశ్వరరావు. ముఖ్యంగా అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ డ్రామా హాల్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం (అప్రమస్ ) మొట్టమొదటి జనరల్ బాడీ మీటింగ్ మరియు నామినేటెడ్ పోస్టుల ప్రమాణస్వీకారాలు ఘనంగా అనంతపురం నందు నిర్వహించినారు,

ఈ కార్యక్రమం ను అనంతపురం జిల్లా అసోసియేషన్ ద్వారా నిర్వహించబడినది. కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు తాండ సాంబశివరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు

రాష్ట్ర ఉపాధ్యక్షుల, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,

రాష్ట్రం కోశాధికారి, అప్రమస్స్, ఫౌండర్, ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడిజిల్లా అసోసియేషన్ అధ్యక్షలు మండలఅధ్యక్షులు,

రాష్ట్ర నలుమూలల నుండి సైనికులు వీరనారిమణులు హాజరై వారి వారి సమస్యలు ముఖ్యంగా, వ్యక్తిగత పెన్షన్, ఎంప్లాయిమెంట్, మొదలగు సమస్యల గురించి రాష్ట్ర అధ్యక్షులు గారికి, రాష్ట్ర కమిటీ వారికి తెలిపి వాటి గురించి సామరస్యంగా ఎలా సాధించుకోవాలో అనే విషయం మీద చర్చలు జరిగినాయి రాష్ట్ర మాజీ సైనికులకు చెందవలసిన సౌకర్యాల గురించి ఈ సమావేశములో ప్రత్యేకంగా చర్చ జరిగింది.

మాజీ సైనికుల డిమాండ్స్. 1) భూసమస్య 2) ఇండ్ల స్థలాలు

3) రిజర్వేషన్స్ గురించి

4) హౌసింగ్ సొసైటీ గురించి ఇలా చాలా విషయాలు రాష్ట్ర కమిటీ వారు మాజీ సైనికులు వీరనారీమణులు తో చర్చించి, తగు సూచనలు తీసుకొని మా సమస్యలను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, దృష్టికి తీసుకొని వెళ్లే విధంగా అందరు ఈ సమావేశములో చర్చించుకొన్నారు, ఈ సమావేశమునకు జిల్లా అసోసియేషన్ నుండి ప్రెసిడెంట్ విశ్వేశ్వరరావు గారు, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి గారు, వైస్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి,కోశాధికారి ప్రసాద్ గారు, ఎస్ సురేంద్ర గారు రాప్తాడు, హేమంతు, తిమ్మంపేట నల్లపురెడ్డిగ, పెద్దా రెడ్డిరామస్వామి ఈ కార్యక్రమం లొ పాలుగోన్నారు.మాజీ సైనికులసమస్య లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.తండా సాంబశివరావు

## రాజకీయ కక్షతోనే ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు

- రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక కక్ష సాధింపు
- మంచి పనులు చేయండి ప్రజల మన్ననలు పొందండి
- తెదేపా ఉనికి కాపాడుకునేందుకే మిథున్ రెడ్డి అరెస్ట్
- లిక్కర్స్ స్కామని గగ్గోలు పెడుతున్నావే..
- నేడు మద్యం ఎమ్మార్పీ ధర అదనపు అమ్మకాలపై నీ వాటా ఎంత
- అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రతిపక్షాన్ని ఇబ్బంది పెడితే
- భవిష్యత్తులో ఇదే పునరావృతం అవుతుంది.ఎంపీపీ హేమలత


ఎంపీపీ సుబ్బర హేమలత

ఆత్మకూరు, జూలై 20 (అనంత ప్రభ)

రాజంపేట వైసిపి ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు కక్షపూరిత రాజకీయాలపై ఆదివారం రోజున ఆత్మకూరు మండల ఎంపీపీ సుబ్బర హేమలత తీవ్రంగా ఖండించారు. తెదేపా భవిష్యత్తులో ఉనికిని కోల్పోతామన్న భయంతోనే దుర్మార్గమైన ఆలోచనలకు పాల్పడుతూ నేడు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు చేయడమేంటని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకుని కక్ష రాజకీయాలతో ప్రతిపక్షాన్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తే భవిష్యత్ లో మూల్యం చెల్లించక తప్పదని ... నేడు కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాన్ని లక్ష్యంగా పెట్టుకుని అరెస్టులు చేసుకుంటూ వెళ్తే నేడు నువ్వు నేర్పుతున్న పాఠాలే... నీకే నేర్పడానికి భవిష్యత్తులో వైసిపి పార్టీ కూడా సిద్ధంగా ఉంటుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇదే పునరావృతం అవుతుందని అనంత జిల్లా ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షురాలు ఆత్మకూరు ఎంపీపీ సుబ్బర హేమలత అన్నారు. ఆదివారం ఆమె రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుపై స్పందించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల ను నెరవేర్చండి ప్రజలు మన్ననలు పొందండి అంతేకానీ ప్రతిపక్షంపై కేసుల అరెస్టు చేయడానికేనా ప్రజలు నీకు అధికారం ఇచ్చింది. హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిన చంద్రబాబు, జనాల ఆలోచనలను డైవర్ట్ చేయడానికే కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. నువ్వు ఎన్ని కుట్రలు లేపిన తెదేపా ప్రభుత్వంపై ప్రజల్లో అప్పుడే వ్యతిరేకత మొదలైందని ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా తెదేపాను బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కనిపిస్తోందని ఎంపీ మిథున్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోవడానికి చేతకాకనే అధికారం అడ్డం పెట్టుకుని అరెస్టులకు దిగుతున్నారని రాష్ట్రంలో తెదేపా ఉనికి కోల్పోతామన్న భయంతోనే ఈరోజు లిక్కర్ స్కామ్ను సృష్టించి అరెస్ట్లు చేస్తున్నారని అన్నారు. లిక్కర్ స్కామని గగ్గోలు పెడుతున్నా కూటమి.. నేడు మద్యం ఎమ్మార్పీ ధర, అదనపు అమ్మకాల (బాటిల్ )పై మరి మీ వాటా ఎంతని ప్రభుత్వాన్ని ఆమె ప్రశ్నించారు. మద్యం అమ్మకాలలో ఎమ్మార్పీ ధరలు మించి అక్రమ వసూలు పాల్పడుతు ప్రజలను ఇబ్బంది పెడతా ఉన్న మరి ఎక్సైజ్ మినిస్టర్ ఏం చేస్తూ ఉన్నారని మద్యం అక్రమ వసులపై ప్రభుత్వం నోరు మెదపడం లేదని మద్యం ఎమ్మార్పీ ధర అదనపు వసూళ్లపై మరి మీ వాట ఎంతని ఆమె ప్రశ్నించారు. ఇది ఇలాగే కొనసాగితే ఏ మాత్రం సహించబోమని ... ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతామని ఆమె తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ... మా అధినేత జగన్ ను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా కుట్రలు పన్నుతూ మా నేతలను అరెస్టు చేస్తున్నారని అన్నారు. మా పార్టీ నేతలను కూడా కూటమి ఎమ్మెల్యేలు చాలా దారుణంగా మాట్లాడుతున్నారని... కానీ సీఎం చంద్రబాబు వాటి గురించి స్పందించకుండా ఇలా మా పార్టీపై అక్కసు చూపుతున్నారని ఆరోపించారు.

## జిల్లాస్థాయిలో బ్యాడ్మింటన్ విజేతలకు ఎమ్మెల్యే దగ్గుపాటి




అనంతపురం, జూలై 20 (అనంత ప్రభ)

అనంతపురం చదువులతోపాటు క్రీడలకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని నాయక్ నగర్ లో ఉన్న స్మాస్ అకాడమీ లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిసాయి. బ్యాట్మింటన్ ఛాంపియన్ షిప్ 2025లో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, పోటీల నిర్వాహకులు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలో చదువులతోపాటు క్రీడలకు కూడా అధిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. వీరంతా రాష్ట్రస్థాయిలో బాగా రాణించి అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. విద్యార్థులకు చదువులు ఎంత ముఖ్యమో వారికి క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. తల్లిదండ్రులు కూడా కేవలం చదువులపై మాత్రమే ఒత్తిడి చేయకుండా క్రీడల వైపు కూడా తమ పిల్లలని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. క్రీడల్లో రాణిస్తే చదువులో కూడా వారు రాణించే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలని చరవాణి లకు దూరంగా ఉంచి క్రీడల వైపు మొగ్గు చూపేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బి బుగ్గయ్య చౌదరి జనరల్ సెక్రెటరీ జయ్ కుమార్, అనంతపురం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకుడు సుధాకర్ యాదవ్ సాకే జయప్ప తదితరులు పాల్గొన్నారు

## విశ్రాంత జీవితం ప్రశాంతంగా సాగాలి





యాడికి, జూలై 20 (అనంత ప్రభ)

విశ్రాంత జీవితం ప్రశాంతంగా సాగాలని తాడిపత్రి నియోజకవర్గం డివిజన్ ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి గాదిరాజు మధుసూదన రాజు పదవీ విరమణ సన్మాన సభలో పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రభుత్వ నేత్ర వైద్యాధికారిగా గత నెల 30వ తేదీన పదవీ విరమణ చేసిన మధుసూదన రాజుకు ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన సభలో పలువురు వైద్య సిబ్బంది, ప్రముఖులు, రాయలచెరువు లయన్స్ క్లబ్ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు కులశేఖర్ మరియు ప్రభుత్వ వైద్యుడు పరమేష్ మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ నేత్ర వైద్యాధికారిగా ప్రజలకు సేవలు అందించారని, మధుసూదన్ రాజు దాదాపు ఆరు మండలాల్లో ప్రతి నిత్యము వైద్య పరంగా ప్రజలకు సేవ చేసేవాడని, వృత్తిరీత్యా తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతతో పనిచేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మధుసూదన్ మరియు సునీత దంపతులను సన్మాన కార్యక్రమానికి వచ్చిన బంధుమిత్రులు ప్రముఖులు అందరూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రాజు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన నేను వృత్తిరీత్యా రాయలసీమలో ప్రజాసేవలో ప్రశంసలందుకోవడంతో తన జన్మ సార్థకమైందన్నారు. విధి నిర్వహణలో నాకు సహకరించిన తోటి సిబ్బందికి అధికారులకు నాయకులకు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మండలాధ్యక్షురాలు బొంబాయి ఉమాదేవి, సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, పి హెచ్ ఆర్ సి డిస్టిక్ మెడికల్ వింగ్ ప్రెసిడెంట్ కుమ్మెత రామిరెడ్డి, లింగం చంద్రశేఖర్, శ్రీ దుర్గమ్మ శారీస్ ప్రొప్రైటర్ కాల్వ శ్రీనివాసులు, ప్రముఖులు రవి ప్రసాద్, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు సర్వేశ్వర్ రెడ్డి, నబి రసూల్, విశ్రాంత ఉపాధ్యాయులు జయప్రసాద్, కుంటుమల్ల ఫణిబాబు, పత్రికా విలేకరులు శ్రీనివాసులు గౌడ్, ప్రసాద్, కుండా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు..!!

- 242.72 టీఎంసీలకు చేరిన నిల్వలు
- మూడు, నాలుగు రోజుల్లో గేట్లుఎత్తే అవకాశం
- శ్రీశైలంకు మళ్లీ పెరిగిన వరద ఉధృతి
- ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌ల నుంచి లక్ష క్యూసెక్కులు దిగువకు విడుదల



ఉరవకొండ, జులై 20 (అనంత ప్రభ)

నాగార్జునసాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు నాగార్జునసాగర్‌లోకి 67,800 క్యూసెక్కులు చేరడంతో నీటి నిల్వ 564.4 అడుగుల్లో 242.72 టీఎంసీలకు చేరుకుంది. సాగర్ నిండాలంటే ఇంకా 69 టీఎంసీలు అవసరం. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద విడుదల చేస్తున్న నేపథ్యంలో మరో మూడు నాలుగు రోజుల్లో నాగార్జునసాగర్ నిండుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. జూరాల, సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,56,327 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 68 వేల క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నాయి.

శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 20వేల క్యూసెక్కులు, హంద్రీ నీవా కోసం 1,013 క్యూసెక్కులను ఏపీ తీసుకుంటుండగా, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 1,600 క్యూసెక్కులను తెలంగాణ తీసుకుంటోంది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కృష్ణా ప్రధాన పాయతోపాటు మలప్రభ, ఘటప్రభలు వరదెత్తుతున్నాయి. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతి పెరిగింది. ఆల్మట్టి డ్యామ్‌లోకి 94వేల క్యూసెక్కులు చేరుతుండగా.. 90 వేల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు.

నారాయణపూర్ డ్యామ్‌లోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.01 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టులోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.22 లక్షల క్యూసెక్కులను దిగు వకు వదిలేస్తున్నారు. తుంగభద్ర డ్యామ్‌కి వస్తున్న 39,339 క్యూసెక్కుల వరదను వచ్చిందొచ్చినట్టుగా దిగువన శ్రీశైలంకు విడుదల చేస్తున్నారు

## శ్రీ పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించిన లాలెప్ప కాలనీవాసులు




యాడికి, జూలై 20 (అనంత ప్రభ)
ఆషాడ మాసంలో శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేయడం ఆచారంగా వస్తుంది ఈ మాసంలో గ్రామ దేవతలను ముఖ్యంగా శ్రీ పెద్దమ్మ తల్లిని పూజించడం వల్ల గ్రామాలన్నీ సుభిక్షంగా ఉంటాయని నమ్ముతారు. ఆషాడ మాసంలో పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, బోనాలు, సారే, చీరలు సమర్పించడం వంటివి చేస్తుంటారు. ఆదివారం యాడికి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లికి లాలెప్ప కాలనీ వాసులు అమ్మవారికి ఇష్టమైన బోనాలను మహిళలు తలపై పెట్టుకుని డప్పు చప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా పురవీధుల గుండా ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు

## రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పెన్నోబులేసు అరెస్ట్



రామగిరి, జూలై 20 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామానికి చెందిన దళిత మైనర్ బాలికపై అఘాయిత్యం చేసిన టిడిపి ఆగాంతకుల ఘటన అందరికీ తెలిసిందే. సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గ రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామం లో ఇటీవల లైంగికంగా వేధింపబడిన దళిత మైనర్ బాలిక ప్రసవించడంతో అమ్మాయి ఆరోగ్య పరిస్థితులను పరామర్శించడానికి వెళ్లిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్నోబులేసు ను మరియు అతని తో పాటు ఎస్సీ సెల్ నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి నాయకులను ఆదివారం రోజున పోలీసుల అరెస్టు చేయడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు



కూడేరు, జూలై 20 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ వడ్డె రమాదేవి భర్త రాజు మండల కన్వీనర్ మురళి ఆధ్వర్యంలో తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులుల శ్రీనివాసులు తన స్వగృహంలో చోళసముద్రం గ్రామానికి చెందిన కమ్మ భాస్కర్, హరిజన. పెన్నోబులేసు (కాంబ్లే) అనారోగ్య పరిస్థితుల కారణంగా ఆపరేషన్ చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు (జ.వీ రిలీఫ్ ఫండ్) ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడంతో ఆ రెండు కుటుంబాలు ఆర్థికంగా మెరుగుపడాలని కోరుకుంటూ ఆదివారం రోజున తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీ పయ్యావుల. శ్రీనివాసులు చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చోళ సముద్రం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆర్థిక సహాయము పొందిన కుటుంబాలు అందరూ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు

## వై. సీ.పీ ఎంపీ మిధున్ రెడ్డిఅరెస్ట్ అక్రమం. - వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు



ఉరవకొండ, జులై 20 (అనంత ప్రభ)
లిక్కర్స్ స్కాంకి ఏ సంబంధం లేని ఎంపీ మిథున్ రెడ్డి ని అన్యాయంగా అరెస్టు చేశారనిఅలాగే చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా అణిచివేస్తే తనుకు ఎదు-రులేకుండా పోతుందనే ఒకే ఒక్క దురుద్దేశంతో చంద్రబాబునాయుడు అరెస్టు చేయించారనివైసిపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి విమర్శించారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు టార్గెట్ చేసి అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేయాలని భావిస్తుంది. ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోనే నాయకులు కార్యకర్తలు ఎవరు భయపడే ప్రసక్తే లేదని ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులు న్యాయపరంగా ఎదుర్కొని అంతిమంగా విజయం సాధిస్తామని మంజునాథ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పట్ల ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని మంజునాథ్రెడ్డి హెచ్చరించారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేసిన పోలీసులు.



పుట్టపర్తి , జూలై 20 (అనంతప్రభ)
జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు ఈరోజు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.
సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.
చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , అటువంటి వాటికి స్వస్తి పలికి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం అధ్యక్షుడు కోటేగంటి నబి రసూల్ ని శాలువాతో సన్మానించిన ముస్లిం ఉద్యోగుల సంక్షేమ సంఘం



తాడిపత్రి, జూలై 20 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా నూర్ భాషా ముస్లిం దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో నిర్వహించిన జిల్లా నూతన కార్యవర్గ సమావేశానికి విచ్చేసి సంఘం అభివృద్ధి లో ఉద్యోగుల సహకారం మరియు సంఘం అభివృద్ధి కి కులస్తుల అభివృద్ధికి నూతన హాస్టల్ నిర్మాణం,ఫంక్షన్ హాల్ అభివృద్ధి ,కార్పొరేషన్ ఏర్పాటు మరియు కులస్తుల సంక్షేమ కార్యక్రమాల గురించి రాష్ట్రప్రభుత్వం తరుపున అన్ని కేటాయించేలా కృషి చేస్తాం అని హామీ ఇచ్చి తన సందేశాన్ని ఇచ్చిన చమన్ సాబ్ గారి కుమారుడు యువనాయకుడు డాక్టర్ ఉమర్ ముక్తార్
కార్యక్రమంలో లో రాష్ట్ర అధ్యక్షులు సిద్దయ్య ఖాదర్ బాషా రాష్ట్ర నాయకులు జిల్లా అధ్యక్షులు మస్తాన్ శిక్షావలి జిల్లా ప్రెసిడెంట్ కాసిం జిల్లా నాయకులు నూర్ భాష్ ముస్లిం ఉద్యోగస్తులు సంఘం నాయకులు మరియు మహిళా నాయకురాలు డ్వామా పీడీ సలీం గారు సప్తగిరి క్యాంఫర్ యజమాని హనీఫ్ గారు జిల్లా సంఘ నాయకులు రాష్ట్ర సంఘనాయకులు మరియు వి హుస్సేన్ పీరా (తాళ్ల పొద్దుటూరు) పాల్గొన్నారు

## ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల



కూడేరు, జూలై 20 (అనంతప్రభ)
భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో 11 సంవత్సరాల సుపరిపాలన పూర్త చేసుకున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో నారాయణపురంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీనాయకత్వంలో 11 సంవత్సరాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నటువంటి విషయాలను ప్రజలకు వివరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి రెడ్డి, మండల అధ్యక్షుడు నాగరాజు, మహిళా మోర్చా నాయకురాలు అనసూయమ్మ, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి. మండల ఉపాధ్యక్షులు రామాంజనేయులు, సీనియర్ నాయకులు నారాయణపురం రామాంజనేయులు,బి గోపాల్ మండల ఉపాధ్యక్షులు మల్లికార్జున,ఎస్సీ మోర్చా నాయకు లు. రాము. మండల కోశాధికారి ఎం శ్రీనివాసులు. నాయకులు యుగేందర్ రెడ్డి. లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల



ఉరవకొండ, జూలై 20 (అనంత ప్రభ)
స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించడానికి సమాయత్తం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం మండల కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించింది.
ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించే విధంగా ఆదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపుతున్నారని ఆరోపించారు.. మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్మీటర్లకు ఒప్పందాలు చేసుకుని, అదాని సంస్థకు టెండర్లను కట్టబెట్టి, భారీ కుంభకోణానికి పాల్పడిందని ధ్వజ మెత్తారు. అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని గుర్తు చేసారు.
ఆనాడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన ప్రభుత్వం ఈనాడు మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వటంతోపాటు, విద్యుత్ భారాలను తగ్గిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని తెలిపారు. అయితే సంవత్సరంలో 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు ఛార్జీలను అదనంగా మోపింది. మొత్తం సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఏ) వసూలు చేస్తున్నారని దుయ్యాబట్టారు. దీనితో బిల్లులు అధికంగా వస్తున్నాయి. స్మార్ట్మటర్లు బిగించిన అనంతరం షాపులు, చిన్నపరిశ్రమలు రెండు, మూడు రెట్లు, కొందరికి 10రెట్లు ఛార్జీలు పెరిగాయి. మీటర్లకు అయ్యే ఖర్చు రూ.10వేల-17వేల వరకు దశలవారీగా వినియోగదారులమైన మాపైనే మోపడం మరింత దారుణం. అధిక విద్యుత్ వినియోగించే సమ-యాలలో అధికరేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయని తూర్పారబట్టారు ప్రీపెయిడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుంది. కరెంట్ బిల్లులు ఆన్లైన్లో పంపడం వల్ల బిల్లులకు జవాబుదారీతనం ఉండదని చెప్పారు. అదానీ స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని ఇంటికి స్మార్ట్మీటర్ బిగించడాన్ని ప్రజలు తిరస్కరించి. పాత మీటర్లనే కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతినే అమలు చేయాలని, గృహాలకు స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, షాపులు, సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, సర్దుబాటు ఛార్జీలు పూర్తిగా రద్దు చేసి బిల్లులు తగ్గించాలని విద్యుత్ వినియోగదారులను సిపిఎం పార్టీ చైతన్యానికి శ్రీకారం చుట్టింది.
వివిధ ప్రజా సంఘాల ఐక్యవేదికల ద్వారా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమానికి సిపిఎం, దాని అనుబంధ సంస్థలుసంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శినెట్యం మధుసూదన్నాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ మూర్తి ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి మండల కమిటీ సభ్యులు సీనప్ప మురళి వీరాంజనేయులు సిద్ధప్ప రవి తదితరులు పాల్గొన్నారు

## గవర్నమెంట్ హాస్పిటల్ నిరసన



అనంతపురం, జూలై 20 (అనంత ప్రభ)
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏడుగురాళ్లపల్లె రామగిరి మండలం ఒక మైనర్ బాలిక అఘాయుక్త పడ్డ ఈరోజు గవర్నమెంట్ హాస్పిటల్ నందున 18వ తారీకు డెలివరీ అయిన అందువలన ఈ గవర్నమెంట్ కూటమి ప్రభుత్వం ఏమి చేస్తా ఉందని ఈ ప్రశ్న అడుగుతా ఉన్నాం. అందుబాగంగా గవర్నమెంట్ నుండి ఏవైతే వస్తాయో అదేవిధంగా అమ్మాయికి బాలకి బాల ప్రసవించిన కుమారునికి గవర్నమెంట్ వచ్చే సదుపాయాలన్నీ చూస్తూ ఆ వాళ్ళకి ప్రత్యేకంగా సరువు చూసుకుంటూ గవర్నమెంట్ ఈ బాధ్యత కూటమి ప్రభుత్వంగానే భరించాల్సిందిగా కోరుతున్నాం మందు భాగంగా ఈ రోజున ఎస్సీ సెల్ విభాగము యువజన విభాగము ఎస్టీసెల్లో విభాగము అంతా కలిసి గవర్నమెంట్ హాస్పిటల్ నిరసన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది

## పేదల కోసమే ఈ ప్రభుత్వం పనిచేస్తుంది



ఉరవకొండ, జూలై 20 (అనంతప్రభ)
రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో, ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్.నుంచి మంజూరైన చెక్కులను ఆదివారంఅనంతపురంలో 29 మంది లబ్ధిదారులకు పయ్యావుల శ్రీనివాసులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
మీకు కష్టం వచ్చినప్పుడు మేము మీ కుటుంబానికి పెద్ద కొడుకులా నిలుస్తామన్న మాటకు మేము కట్టుబడి ఉన్నాం. ఆరోగ్య సమస్యల కారణంగా ఎదురవుతున్న ఆర్థిక భారం నుంచి ఉపశమనం కలిగించేందుకు సీఎంఆర్ఎఫ్.ద్వారా ఈ సహా-యాన్ని అందిస్తున్నాం. పేదల కోసమే ఈ ప్రభుత్వం పనిచేస్తోంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం రూ. 21,90,359 విలువైన చెక్కులు 29 మందికి మంజూరయ్యాయి. చెక్కులను పయ్యావుల శ్రీనివాసులు స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు.

## డాక్టర్ బోధపాటి నీరజ కుమారునికి అన్నప్రాసన



ఉరవకొండ, జూలై 20 (అనంతప్రభ)
హైదరాబాద్ లో డాక్టర్,బోధపాటి నీరజ కుమారుని అన్నప్రాసన కార్యక్రమము, నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రూ 15,485 కోట్లువిద్యుత్ సర్దుబాటు భారం. వినియోగదారులకు శాపం



ఉరవకొండ, జూలై 20 (అనంత ప్రభ)
స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించడానికి సమా-యత్తం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం మండల కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించింది.
ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించే విధంగా ఆదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపుతున్నారని ఆరోపించారు.. మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్మీటర్లకు ఒప్పందాలు చేసుకుని, అదాని సంస్థకు టెండర్లను కట్టబెట్టి, భారీ కుంభకోణానికి పాల్పడిందని ధ్వజ మెత్తారు. అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని గుర్తు చేసారు.
ఆనాడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన ప్రభుత్వం ఈనాడు మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వటంతోపాటు, విద్యుత్ భారాలను తగ్గిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని తెలిపారు. అయితే సంవత్సరంలో 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు ఛార్జీలను అదనంగా మోపింది. మొత్తం సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఏ) వసూలు చేస్తున్నారని దుయ్యాబట్టారు. దీనితో బిల్లులు అధికంగా వస్తున్నాయి. స్మార్ట్మటర్లు బిగించిన అనంతరం షాపులు, చిన్నపరిశ్రమలు రెండు, మూడు రెట్లు, కొందరికి 10రెట్లు ఛార్జీలు పెరిగాయి. మీటర్లకు అయ్యే ఖర్చు రూ.10వేల-17వేల వరకు దశలవారీగా వినియోగదారులమైన మాపైనే మోపడం మరింత దారుణం. అధిక విద్యుత్ వినియోగించే సమయాలలో అధికరేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయని తూర్పారబట్టారు ప్రీపెయిడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుంది. కరెంట్ బిల్లులు ఆన్లైన్లో పంపడం వల్ల బిల్లులకు జవాబుదారీతనం ఉండదని చెప్పారు. అదానీ స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని ఇంటికి స్మార్ట్మీటర్ బిగించడాన్ని ప్రజలు తిరస్కరించి. పాత మీటర్లనే కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతినే అమలు చేయాలని, గృహాలకు స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, షాపులు, సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, సర్దుబాటు ఛార్జీలు పూర్తిగా రద్దు చేసి బిల్లులు తగ్గించాలని విద్యుత్ వినియోగదారులను సిపిఎం పార్టీ చైతన్యానికి శ్రీకారం చుట్టింది.
వివిధ ప్రజా సంఘాల ఐక్యవేదికల ద్వారా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమానికి సిపిఎం, దాని అనుబంధ సంస్థలుసంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శినెట్యం మధు-సూదన్నాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ మూర్తి ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి మండల కమిటీ సభ్యులు సీనప్ప మురళి వీరాంజనేయులు సిద్ధప్ప రవి తదితరులు పాల్గొన్నారు

## కర్నూల్ లో ఆంధ్రా హైకోర్టు బెంచ్ ఏర్పాటులోకిరికిరి- కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి - న్యాయవాది కృష్ణ మూర్తి




ఉరవకొండ, జులై 20 (అనంత ప్రభ)
కర్నూలులో ఏపీ హైకోర్టు బెంచ్ ఏర్పాటులో పెద్ద కిరికిరి ఏర్పడిందని అడ్వకేట్ కృష్ణమూర్తి ఆరోపించారు. అనంత ప్రభ విలేకరితో న్యాయవాది కృష్ణమూర్తి మాట్లాడుతూ
భారత దేశములో 25 హైకోర్టు లున్నాయని ఆయన పేర్కొన్నారు.ఏడు రాష్ట్రాలలో 1.తమిళనాడు,2.ఉత్తర ప్రదేశ్,3.మధ్యప్రదేశ్,4.పశ్చిమ బెంగాల్,5.మహారాష్ట్ర, 6.రాజస్థాన్, 7.అస్సాం. తదితర రాష్ట్రాలలో రాష్ట్రాలలో హైకోర్టు బెంచీల యేర్పాటు విషయంలో ఏమాత్రం అడ్డంకులు లేకుండా ఆయా రాష్ట్రాలు న్యాయ పరిపాలన సజావుగా నిర్వహిస్తున్నారు. అయితే ఆంధ్రా రాష్ట్రం లో ఆంధ్రా హైకోర్టు బెంచ్ ను రాయల సీమలో యేర్పాటు విషయములో
కిరి కిరీ కిరికిరి ఉందని న్యాయవాది ఆరోపించారు. ఆంధ్రా కోస్తా వారు కిరీ కీరి పెట్టి కోవాల్సిన అవసరం ఎందుకు వచ్చినది. ఎందుకు ఈ ఆంధ్రా కోస్తాకు అతి దురాశ. ఆంధ్రా హైకోర్టు బెంచ్ రాయలసీమ-లో యేర్పాటు చెయ్యడానికి అన్ని అర్హతలు ఉన్నాయి. ఆంధ్రా కోస్తా రాయలసీమ ప్రాంతానికి రమారమి 500 కిలోమీటర్లు దూరం ఉన్నది. ఆంధ్రా కోస్తా%ఁ% రాయలసీమ జనాభా 4.69 కోట్ల జనాభా ఉన్నది. యిందులో 4 రాయలసీమ జనాభా 1.59 కోట్లు
ఉంది అంటే ఆంధ్రా రాష్ట్ర జనాభాలో 25% శాతం ఉన్నది.
43% శాతం భూభాగం ఉన్నది.పన్నులు 38% శాతం చెల్లెస్తున్నారు. ఆంధ్రా హైకోర్టులో కేసులు 1/3 % శాతం కూడా ఉన్నవి. భారత అత్యున్నత న్యాయ-స్థానం సుప్రీం కోర్టు మార్గ ధర్మకములు కూడా ఉన్నవి. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు వేసిన కమిటీ జస్వంత్ సింగ్ కమిటీ కి కూడా అనుకూలంగాఉన్నవి. ఆంధ్రా కూటమి ప్రభుత్వం నకు ఆంధ్రా హైకోర్టు బెంచ్ రాయలసీమ లో
నిజముగా యేర్పాటు చేసే ఉద్దేశ్యం ఉంటే యీ నెల ఆఖరు జులై 31 కల్లా యేర్పాటు చేయాలని కృష్ణ మూర్తి డిమాండ్ చేశారు.. భారత కేంద్ర ప్రభుత్వం జుట్టు మన ఆంధ్రా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతిలో ఉంది.. ఆంధ్రా హైకోర్టు బెంచ్ రాయలసీమ కర్నూలు నిజముగా ఏర్పాటు చేయాలని కుండా ఈ నెల జులై 31 లోపల యేర్పాటు చెయ్య వచ్చును.
గత వై సీ పీ ప్రభుత్వం అధినేత అప్పుడు ముఖ్యమంత్రి,యిప్పుడు మాజీముఖ్యమంత్రి వర్యులు మూడు రాజధానుల లలో ఒక రాజధాని అదే మూడు లో ఒకటి న్యాయ రాజధాని నీ ( ఆంధ్రా హైకోర్టు), యిస్తాను అని రాయలసీమ ప్రాంతము కర్నూలుకు యివ్వలేదు. తీరా భారత సుప్రీం కోర్టులో రాయలసీమ కర్నూలుకు
ఆంధ్రా హైకోర్టు యివ్వడం లేదు అని అఫిడవిట్ వేశాడు. కావున మన రాయలసీమ ప్రాంత పాలక వర్గాలు ఆంధ్రా న్యాయరాజధాని యివ్వరు. ఆంధ్రా హైకోర్టు బెంచ్ కాదుకదా ఆంధ్రా హైకోర్టు స్టాల్ కూడా ఇవ్వరు. మనం పోరాటం చేయనిదే. మన రాయలసీమ ప్రాంతం నకు ఏమి ఇవ్వరు. రాయలసీమ లో పెట్టిన సంస్థలను ఆంధ్రా కోస్తాకు తరలించిన విషయం మనకు విదితమే.
కూటమి ప్రభుత్వము వెంటనే స్పందించి కర్నూల్లో హైకోర్టు రెంట్ ఏర్పాటు చేయాలని న్యాయవాది కృష్ణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.







# కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

గుడ్డు సులభంగా పొందగలిగే ఆహారం ఇది మీ జుట్టు సమస్యను అధిగమించడానికి మంచి పరిష్కారం. జుట్టుకు కోడిగుడ్డు రాసుకోవడం వల్ల జుట్టు రాలిపోకుండా నిరోధించడమే కాకుండా మీ జుట్టుకి కావసిన అనేక పోషక విలువలు అందిస్తుంది. ముఖ్యంగా పోషకాలు, బయోటిన్ మరియు బి-కాంప్లెక్స్ విటమిన్లు కోడి గుడ్డు లో లభిస్తాయి ఇవి మీ జుట్టును మూలాల నుండి బలోపేతం చేసి కొత్త జుట్టును పరగడానికి సహాయపడుతుంది మరియు జుట్టును ఒత్తుగా చేస్తుంది.

కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు

కొన్నిసార్లు జుట్టు మధ్యలో విరిగిపోతుంది తెగిపోతూ ఉంటుంది. ఈ కారణంగా జుట్టు పెరగడం ఆగిపోతుంది. ఈ పరిస్థితిలో కోడి గుడ్డు లో ఉండే పచ్చసొన జుట్టుని దృఢంగా చేయడానికి సమ-ర్థవంతంగా పనిచేస్తుంది ఎందుకంటే గుడ్డు పచ్చసొనలో ఉన్న లుటిన్ జుట్టును దృడంగా చేసి జుట్టు తెగిపోకుండా కాపాడుతుంది.

జుట్టు ప్రకసవంతగా చెస్తుంది

జుట్టు పెద్దదిగా దట్టంగా మరియు బలంగా ఉంటే సరిపోదు జుట్టు ఒత్తుగా దృఢంగా ఉండటంతోపాటు జుట్టు తేమగా ప్రకాశవంతంగా కలిగి ఉండటం కూడా అవసరం. జుట్టులో మెరిసే కారణంగా జుట్టు ఆకర్షణగా అందంగా కనిపిస్తుంది. దీని కోసం మీరు తరచూ బ్యూటీ పార్లర్ లేదా సెలూన్‌కి వెళ్లి వివిధ ఉత్పత్తులకు డబ్బు ఖర్చు చేస్తారు కానీ దాని ప్రభావం కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. అదే సమయంలో జుట్టుకి రసాయనాలు వాడడం ద్వారా జుట్టు సహజ ప్రకాశాన్ని కోల్పోతుంది. ఈ సందర్భంలో జుట్టుకి కోడిగుడ్డు రాసుకోవడం వల్ల ఈ సమస్యను సహజంగానే చాలావరకు పరిష్కరించుకోవచ్చు. కోడి గుడ్డు తెల్ల సోనలో ఉండే ప్రోటీన్ మీ జుట్టును పోషించి ఆరోగ్యకరమైన షైన్‌ని ఇస్తుంది.

జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

జుట్టుకు 70 శాతం ప్రోటీన్ అవసరమని . ఈ సందర్భంలో గుడ్లలోని ప్రోటీన్ మీ జుట్టుకు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తుంది. ఇది మీ జుట్టు నిర్మాణంలో దెబ్బతిన్న కెరాటిన్ నయం చేసి జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

గుడ్డు తెల సోన



కోడి గుడ్డు లో ఉన్న తెల్ల సోనలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో నియాసిన్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, పొటాషియం మరియు సోడియం వంటి ఖనిజాలు ఉంటాయి ఇవి జుట్టు పెరగడానికి సహాయపడతాయి. జిడ్డుగల జుట్టు ఉన్నవారు కోడి గుడ్డు లో ఉన్న తెల్లసొన మాత్రమే వాడాలి ఎందుకంటే ఇది మీ జుట్టు చర్మంపై ఉండే జిడ్డు ఉత్పత్తిని నియంత్రించడానికి సహాయపడుతుంది.

గుడ్డు-పచ్చసొన

గుడ్డు పచ్చసొన కూడా ప్రోటీన్ అధికంగా ఉంటుంది (తెలుపు కంటే తక్కువ). బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు ఫోలిక్ ఆమ్లం యొక్క గొప్ప మూలం. గుడ్డు పచ్చసొనలో ఉన్న కొవ్వు జుట్టును బాగా కండిషన్ చేస్తుంది. పొడి మరియు ఎక్కువ తేమ లేని జుట్టు ఉన్నవారు కోడిగుడ్డు పచ్చసొన వాడాలి.

మొత్తం గుడ్డు

పచ్చసొన మరియు తెల్లసొనలో రెండూ ప్రోటీన్ యొక్క మంచి మూలం అయినప్పటికీ, గుడ్డు తెలుపు మరింత పోషకమైనది. మీరు మొత్తం గుడ్లను ఉపయోగిస్తే, మీరు పచ్చసొన మరియు గుడ్డు యొక్క రెండింటి ప్రయోజనాన్ని పొందుతారు. సాధారణ మరియు మిశ్రమ జుట్టు ఉన్న మహిళలకు మొత్తం గుడ్ల వాడితే మంచిది.

# త్రిఫల చూర్ణం తీసుకుంటే అందం, ఆరోగ్యం- దాన్ని ఎలా తీసుకోవాలంటే?

అజీర్తి సమస్యలు వేధిస్తున్నాయా? రాత్రి నిద్ర తర్వాత జుట్టు రాలిపోవడం జరుగుతుందా? మొహం మీద ఎప్పుడు మొటిమలు వస్తూ ఇబ్బంది పెడుతున్నాయా? కావిటీస్ తో బాధపడుతున్నారా? అధిక బరువు కూడా వేధిస్తుందా? ఈ సమస్యలన్నింటికి ఒక్కటే పరిష్కారం. అదే ఆయుర్వేదంలోని త్రిఫల చూర్ణం. ఎన్నో ప్రయోజనాలు కలిగిన గొప్ప మూలికల పదార్థం. జీర్ణకోశ సమస్యల దగ్గర నుంచి దంతాలు పుచ్చిపోకుండా కాపాడే వరకు ఇది అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. వ్యాధులని తగ్గించి దీర్ఘాయువుని పెంచేందుకు దీన్ని తీసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

## త్రిఫల అంటే ఏంటి?

అమలాకి, బిభితాకి, హరితకి అనే మూడు ఆయుర్వేద మూలికల పొడి ఈ త్రిఫల చూర్ణం. ఆయుర్వేదం ప్రకారం వాటా, పిత, కఫ దోషాలని ఇది సమతుల్యం చేస్తుంది. శక్తివంతంగా అనారోగ్యాలు లేకుండా చురుకైన జీవితాన్ని గడిపేందుకు త్రిఫల చూర్ణం సహాయపడుతుంది. అమలాకి అంటే ఉసిరి. కాలేయ పనితీరుని నియంత్రిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. బిభితాకి కఫ దోషాన్ని సమతుల్యం చేస్తుంది. పెద్ద పేగుని శుభ్రపరుస్తుంది. శ్వాసకోశ వ్యవస్థని కాపాడుతుంది. హరితకిలో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. జీర్ణవ్యవస్థని మెరుగుపరచడానికి సహాయపడతాయి.

## ఎలా తీసుకోవాలి?

త్రిఫల పొడి, క్యాప్స్యూల్, ద్రవ రూపంలో లభిస్తుంది. ఏది ఎంచుకున్నా మంచిదే. మౌత్ వాష్, చర్మ సంరక్షణ లేదా జుట్టు సంరక్షణ కోసం ఉపయోగించాలని అనుకుంటే దాన్ని పొడి రూపంలో తీసుకోవాలి. రుచి నచ్చకపోతే క్యాప్సూల్స్ గా తీసుకోవచ్చు. దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

వ్యర్థాలని తొలగిస్తుంది: పేగుల్లోని విష వ్యర్థాలని తొలగించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. రోజంతా శక్తి పుష్కలంగా ఉంటుంది. పెద్ద పేగు శుభ్రపడటం వల్ల అధిక బరువు తగ్గించేందుకు సహాయపడుతుంది.



గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల శరీరంలోని హానికరమైన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది. ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా అడ్డుకుంటుంది. అధిక రక్తపోటుని తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఊబకాయం, మధుమేహం వల్ల కలిగే గుండె సమస్యల నుంచి రక్షిస్తుంది.

కంటికి మేలు: కంటి శుక్లం, దృష్టి లోపం, గ్లకోమా వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. త్రిఫల చూర్ణాన్ని రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, టానిన్లు, ఫినాల్స్, పాలీఫెనాల్స్, ఫైటో కెమికల్స్ తో పాటు ఇతర పోషకాలు అధికంగా ఉన్నాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల జలుబు, దగ్గు, సాధారణ ఇన్ఫెక్షన్లు, అలర్జీలని నయం చేసేందుకు సహాయపడుతుంది. తెల్ల రక్తకణాల స్థాయిని పెంచుతుంది.

ఐబీఎస్ కి చికిత్స: ఇరిటేటబుల్ బవెల్ సిండ్రోమ్(ఐబీఎస్) చికిత్సకి కొన్ని సందర్భాల్లో ఉపయోగపడుతుంది. మలబద్ధకం సమస్య ఉంటే దీన్ని తీసుకోవచ్చు. ఒకవేళ అతి-సారం ఇబ్బంది పెడుతుంటే మాత్రం ఈ చూర్ణం తీసుకోకపోవడమే ఉత్తమం.

దంత సమస్యకి నివారిణి: యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగిన త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల దంతాలు పుచ్చిపోకుండా కాపాడుతుంది. చిగురు వాపుని తగ్గిస్తుంది. దీని మౌత్ వాష్ గా తీసుకుంటే నోటి ఇన్ఫెక్షన్స్ ని నివారిస్తుంది.

జుట్టు పెంచుతుంది: జుట్టు ఆరోగ్యానికి ఇది చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఈ చూర్ణాన్ని కొబ్బరి నూనెతో కలిపి తలకు, జుట్టుకి బాగా పట్టించాలి. ఒక గంట తర్వాత తేలికపాటి షాంపుతో శుభ్రం చేసుకోవాలి. వారానికి రెండు సార్లు ఈ రెమిడీని ప్రయత్నిస్తే మీరు మంచి ఫలితాలు చూస్తారు.

# మొఘల్ చక్రవర్తులకు ఎండు అల్లం అంటే ఎందుకంత ప్రేమ?



ఎండు అల్లాన్ని మొఘల్ చక్రవర్తులు సౌంత్ లేదా సోంత్ అని పిలుస్తారు. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లోని ప్రజలు దీన్ని అలానే పిలుస్తారు. భారతీయ సుగంధ ద్రవ్యాల్లో ఇది కూడా ఒకటి. మొఘులులకు ఎండు అల్లం అంటే ఎంతో ఇష్టం. వండిన ప్రతి వంటకంలోనూ దీన్ని వేసి వండాల్సిందే. ఇది చైనాలో పుట్టిందని చెబుతారు, కానీ కొంతమంది దీని పుట్టిల్లు భారత దేశమే అంటారు. ఎండు అల్లం వాడడం అనేది ఐదు వేల సంవత్సరాల నుంచి ప్రారంభమైందని చరిత్రకారులు చెబుతారు. క్రీస్తుపూర్వం ఏడు - ఎనిమిది శతాబ్దాలలో రచించిన ఆయుర్వేద గ్రంథం 'చరక సంహితం'లో 'హరిద్వర్గ' అధ్యాయంలో ఈ సోంత్ ప్రస్తావన ఉంది. చైనా నుండి భారతదేశానికి వచ్చిన బౌద్ధ సన్యాసి షాహియాన్ తన పుస్తకంలో కూడా అల్లం గురించి వివరిస్తూ చైనా, భారత దేశంలో దాని సాగు గురించి రచించాడు. ఈ రెండు దేశాల వల్లే అల్లం ప్రపంచ దేశాలన్నింటికీ వ్యాప్తి చెందింది. ఇప్పుడు భారతదేశం అల్లం ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. అమెరికా, సౌదీ అరేబియా వంటి దేశాలకు మన దేశం నుంచే ఎగుమతి అవుతోంది అల్లం.మొఘల్ చక్రవర్తులు మన దేశాన్ని పరిపాలించిన కాలంలో అక్బర్ చక్రవర్తి ఆగ్రాలో అల్లాన్ని అధికంగా పండించేలా చేశారు. అలాగే అక్కడి నుంచి లాహోర్‌కు కూడా రవాణా చేసేవారు. ఎండు అల్లానికి పెద్ద మార్కెట్ అప్పట్లో లాహోర్లో ఉండేదని చెబుతారు.

## ఆయుర్వేదంలో ముఖ్య పాత్ర




ఆయుర్వేదంలో పొడి అల్లానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీన్ని చాలా ఔషధాలలో ఉపయోగిస్తారు. పొడి రూపంలో, కషాయం రూపంలో, మాత్రల రూపంలో, లేహ్యం రూపంలో కొన్ని సంవత్సరాలుగా ఆయుర్వేదంలో దీన్ని ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేద గ్రంథం చెబుతున్న ప్రకారం ఎండు అల్లం పొడి గుండెకు మేలు చేస్తుంది. రక్తస్రావాన్ని నివారిస్తుంది. క్యాన్సర్ నిరోధకంగా కూడా పనిచేస్తుంది. ఆహారంపై ఆసక్తి కలిగేలా చేస్తుంది. అందుకే ఎండు అల్లాన్ని రోజూ ఉపయోగించమని సూచిస్తుంది ఆయుర్వేదం.

## ఎండు అల్లంతో ఇంటి చిట్కాలు



1. కడుపులో మంటగా ఉన్నప్పుడు అల్లం పొడిని కాస్త గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగితే వెంటనే ఆ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.
2. గొంతు నొప్పి లేదా తలనొప్పి చికిత్స కోసం కూడా దీన్ని ఉపయోగించవచ్చు. ఎండు అల్లం పొడిని పేస్టులా తయారు చేసి తల పైన అప్లై చేసుకున్నా, గొంతు పైన అప్లై చేసుకున్నా నొప్పి తగ్గుతుంది.
3.జలుబు నుండి వెంటనే ఉపశమనం కలగాలంటే ఎండు అల్లం పొడిలో కాస్త బెల్లం కలిపి భోజనం చేశాక తినాలి.
4. బరువు తగ్గాలనుకునే వారికి కూడా పొడి అల్లం చాలా మేలు చేస్తుంది. దీనిలో థర్మోజనిక్ ఏజెంట్లు అంటే వేడిని పెంచే పదార్థాలు ఉంటాయి. ఈ అల్లం పొడి శరీరంలోని కొవ్వుని కాల్చి బరువు తగ్గడానికి సాయం పడుతుంది.

# అరుదైన మౌలిక నీలం పసుపు



### కొబ్బరినూనె,కరివేపాకుతో నూనె..

కొబ్బరినూనె గురించి తెలియని వారు ఉండారు. దీనిలోని పోషకాలు ఆయుర్వేదం ప్రకారం జుట్టుని సంరక్షిస్తుంది. ఇందులో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జుట్టు షాఫ్ట్‌లోకి చొచ్చుకుపోయి ప్రోటీన్‌లా పని చేస్తుంది. ఇక కరివేపాకులో యాంటీ ఆక్సిడెంట్స్, అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టుని పెరిగేలా చేస్తాయి. ఈ రెమిడీని ఉపయోగించడానికి పాన్‌లో కొబ్బరినూనెని వేడి చేసి కొన్ని తాజా కరివేపాకులు వేయండి. దీన్ని వేడి చేసి చల్లారనివ్వండి. దీనిని జుట్టుకి మసాజ్ చేయండి. ఓ రాత్రంతా అలానే ఉంచొచ్చు. లేదా 30 నిమిషాల పాటు ఆగిన తర్వాత షాంపూ చేయండి.

### భృంగరాజ్..

భృంగరాజ్.. ఈ మధ్యకాలంలో ఎక్కువ పాపులర్ అవుతున్న మూలిక ఇది. ఇప్పుడంటే సిటీల్లో ఉన్నవారికి తెలుస్తుంది. కానీ, అంతకుముందు గ్రామాల్లోని వారికి ఇది తెలుసు. ఈ చెట్టులో ఎక్కువగా ఐరన్, విటమిన్ ఇ, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. ఇవి జుట్టు కుదుళ్ళని బలంగా చేస్తాయి. నూనెలో ఈ ఆకులు వేసి మరిగించి అది గోరువెచ్చగా అయ్యాక తలకి రాసుకోవాలి. ఇది స్కాల్ప్‌ని బలంగా చేస్తాయి. నిద్రపోయే ముందు తలకి రాయడం వల్ల జుట్టు రాలే సమస్యలు తగ్గుతాయి.

### ఉల్లిపాయ రసం..

ఉల్లిపాయ రసం కూడా జుట్టు పెరిగేలా చేస్తుంది. దీనిలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి జుట్టుని బలంగా చేస్తుంది. ఉల్లిరసాన్ని కొబ్బరి నూనెలో కలిపి అందులోనే మందార, కరివేపాకు ఇతర మూలికలు వేసి ఆయిల్‌ని మరిగించి గోరువెచ్చగా అయ్యాగా తలకి రాయాలి. దీని స్కాల్ఫ్, హెయిర్‌కి మసాజ్ చేయాలి. కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచండి.

### ఉసిరి పొడి..

ఉసిరి పొడిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీనిని రాయడం వల్ల జుట్టు పెరుగుతుంది. ఇందులో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. కొల్లాజెన్‌ని ఉత్పత్తి చేసి జుట్టు పెరిగేలా చేస్తుంది. అందుకోసం ఉసిరి ప్యాక్ వేసుకోవచ్చు. ఉసిరిపొడిని నీటితో కలిపి జుట్టుకి ప్యాక్ వేసుకోవాలి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గి బాగా పెరుగుతుంది.

# కడుపులో మంటగా ఉందా? ఈ ఆయుర్వేద చిట్కాలతో వెంటనే ఉపశమనం

ఛాతిలో లేదా కడుపులో మంట, కడుపు ఉబ్బరంగా అనిపించడాన్ని గ్యాస్ ప్రాబ్లం అని చెబుతుంటాం. మనలో ఎవరో ఒకరు ఈ సమస్యను ఏదో ఒక సందర్భంలో ఎదుర్కొనే ఉంటాం. కడుపులో గ్యాస్ చేరినపుడు భుక్తాయాసంగా ఉంటుంది. గ్యాస్ పైకి లేదా పక్కలకు విస్తరించినపుడు రకరకాలుగా నొప్పి కూడా వస్తుంది. దీని కోసం మాములుగా యాంటీసీడ్స్(%ూత్ఖుఎఱం%) వాడుతుంటారు. ఇవి ఎక్కువ కాలం పాటు వాడితే కిడ్నీల మీద దుష్ప్రభావం పడుతుంది. అలా అని మందులు వేసుకోకపోతే రోజువారీ జీవితంలో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కనుక ఇతర దుష్ప్రభావాలు లేకుండా చిన్న చిన్న చిట్కాలతో కూడా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

ఆయుర్వేద వైద్యులు డాక్టర్ డిక్సా భావ్ సర్ సవలియా ఇన్ స్టాగ్రామ్ ద్వారా అసిడికి కొన్ని చికిత్సల గురించి తెలిపారు. వయసు పెరిగే కొద్దీ పిత్త గుణం ఆధిపత్యం చూపుతుంది. వాత, కఫ దోషాలు బాల్యంలో, ఇంకా వృద్ధాప్యంలో ఎక్కువ ఆధిపత్యంలో ఉంటాయని ఆమె అభి్ర-పాయపడ్డారు.

మనం తీసుకునే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని సావలియా పేర్కొన్నారు. ఈరోజుల్లో చాలా మంది కంటికి నచ్చింది లేదా రుచి బావుందని తినేస్తున్నారు. ఫలితంగా జీర్ణసంబంధ ఇబ్బందులు వస్తున్నాయి. అంతేకాదు, పెరిగిన ఒత్తిడి కూడా అసిడిటి సమస్య పెరగడానికి మరో కారణం. తగినంత శారీరక శ్రమ లేకపోవడం, వ్యాయామం గురించి పట్టించుకోకపోవడం వంటివి కూడా కారణాలే అని అభిప్రాయపడ్డారు. 12 వారాల పాటు తీసుకోవాల్సిన ఆయుర్వేద చికిత్సల గురించి మూడు రకాల చిట్కాలను వివరించారు "శరీరంలో మాత్రమే కాదు మనసులో కూడా చేరిన పిత్తం తగ్గించి మీ అసిడిటీ సమస్య నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది" అని చెప్పారు.

## ధనియాల కషాయం

ఒక గ్లాసు అంటే దాదాపు 300 మి.లీ. నీళ్లు తీసుకొని దానిలో ఒక టేబుల్ స్పూన్ ధనియాలు, 5 పుదీనా ఆకులు, 15 కరివేపాకులు వేసి 5 నిమిషాల పాటు మరిగించాలి. తర్వాత ఈ కషాయాన్ని వడకట్టి పరగడుపున తీసుకోవాలి.

## సోంప్



ప్రతి భోజనం తర్వాత ఒక టీ స్పూన్ సోంఫ్ నమలడం ద్వారా కూడా కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం దొరుకుతుంది.


## రోజ్ టీ

ఒక కప్పు అంటే దాదాపు 150 మి.లీ. నీళ్లు తీసుకుని 3 నిమిషాల పాటు మరిగించాలి. దానికి కొన్ని ఎండు గులాబి రేకులను చేర్చి మూత పెట్టి ఉంచాలి. 5 నిమిషాల తర్వాత వడగట్టి తీసుకుంటే మంచిది. దీన్ని రాత్రి నిద్రకు అరగంట ముందు తాగితే మంచి గుణం కనిపిస్తుంది.

ఇలా.. 12 వారాల పాటు పైన సూచించిన చిట్కాలు పాటించి చూడండి. తప్పకుండా మీ సమస్య దూరం అవుతుందని ఆమె హామీ ఇస్తున్నారు. కొందరు క్రానిక్ అసిడిటీతో కూడా బాధ పడుతుంటారు. వీటికి ఆయుర్వేదంలో మంచి పరిష్కారాలు ఉన్నాయని ఆమె తన పోస్ట్ లో వివరించారు.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మొటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవిందే్నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోషన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com